గృహలక్ష్మితో పేదోడి సొంతింటి కల సాకారం

• ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి • చౌటుప్పల్, నారాయణపురం, చండూరులో గృహలక్ష్మి మంజూరు పత్రాలు అందజేత

చౌటుప్పల్,అక్టోబర్ 8 : గృహలక్ష్మి పథకంతో పేదల సొంతింటి కల సాకారం మవుతుందని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల వ్యాప్తంగా 432 మందికి గృహలక్ష్మి లబ్ధిదారులకు చౌటుప్పల్ పట్టణంలోని జయశ్రీ ఫంక్షన్‌హాల్‌లోఆదివారం గృహలక్ష్మి మంజూరు పత్రాల పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పథకం నిరంతరం కొనసాగుతున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ భాస్కర్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చండూరు : గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురంలో..

సంస్థాన్ నారాయణపురం : మండల వ్యాప్తంగా 498 మంది లబ్ధిదారులకు మంజూరైన గృహలక్ష్మి లబ్ధిదారులకు మండలంలోని పుట్టపాక గ్రామంలోని ప్రొసీడింగ్స్ పత్రాలు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభార్‌రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలనలో స్కాములు జరిగితే సీఎం కేసీఆర్ పాలనలో జెట్ స్పీడుతో అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వీరమల్ల భానుమతీ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు జక్కిడి జంగారెడ్డి,యాదవరెడ్డి, ఎంపీటీసీలు కరంటోతు విజయ, శివరాత్రి కవితాసాగర్, ఈసం యాదయ్య, నర్రి పావని, సర్పంచులు శ్రీహరి,జైపాల్ రెడ్డి, కట్టెల భిక్షపతి, సామల భాస్కర్, సుర్వి యాదయ్య, యాదిరెడ్డి, పాండురంగా నాయక్, పోట్ట సత్యం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కత్తుల లక్ష్మయ్య, ఎంపీడీఓ రాములు, పాల్గొన్నారు.

అర్హులందరికీ గృహలక్ష్మి

చండూరు : అర్హులందరికీ గృహలక్ష్మి పథకం వర్తిస్తున్నదని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బీఆర్‌సీ ఫంక్షన్ హాల్‌లో గృహలక్ష్మి లబ్ధిదారులకు ఆదివారం ఏర్పాటు చేసిన పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు నియోజకవర్గానికి 3 వేల మందికి గృహలక్ష్మి ఇండ్లు మంజూరయ్యాయని, మంజూరు కానీ వారు నిరాశ పడవద్దన్నారు. రెండో విడుత మంజూరు అవుతాయని, ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలన్నారు. అనంతరం 634 గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళావెంకన్న, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గుర్రం మాధవీవెంకట్‌రెడ్డి, రైతు సేవా సహకార సంఘం చైర్‌పర్సన్ కోడి సుష్మావెంకన్న, కౌన్సిలర్లు అన్నెపర్తి శేఖర్, చిలుకూరి రాధికాశ్రీనివాస్, కొన్‌రెడ్డి యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు బొమ్మరబోయిన వెంకన్న, ఉజ్జిని అనిల్‌రావు, యత్తపు మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

మునుగోడు : మండలంలో కల్వకుంట్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకుడు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ మేకల రాజేందర్‌రెడ్డి ఆదివారం మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయనకు లాబీ కండువా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు. ఆయన వెంట బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మేక మహేందర్‌రెడ్డి ఉన్నారు.

మునుగోడు: సోలిపురం బ్రిడ్జి నిర్మాణానికి శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సోలిపురం బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన

మునుగోడు : మండలంలోని సోలిపురం గ్రామవాగుపై రూ.4.50 కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. గతంలో ఈ గ్రామ సర్పంచుల ఎన్నో సార్లు ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోయింది. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సోలిపురం గ్రామానికి ప్రచారానికి వచ్చినప్పుడు ఇచ్చిన హామీ ప్రకారం శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయించినట్లు చెప్పారు. త్వరలో టెండర్లను పిలిచి పనులు ప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామియాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండ పురుషోత్తంరెడ్డి, సోలిపురం సర్పంచ్ నకిరేకంటి పద్మాయాదయ్య, ఎంపీటీసీ వనం నిర్మలాయాదయ్య, ఇరిగేషన్ డీఈఈ ప్రేమకుమార్, ఏఈఈ వెంకటరమణ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్స్ నిర్మించడంపై హర్షం

చౌటుప్పల్, అక్టోబర్ 8 : చౌటుప్పల్ మున్సిపాలిటీపరిధిలోని తంగడపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి రూ.50 లక్షలతో వివిధ కులాలకు కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు కృషి చేయడం పట్ల పలువురు నాయకులు ఆదివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ ప్రకటనలో విడుదల చేసిన వారిలో మా జీ సర్పంచ్ ముటుకుల్లోజు దయాకరాచారి, మాజీ ఎంపీటీసీ గ్యార కిష్టయ్య, నాయకులు కేతరాజు గోపాల్, రావుల ముత్యాలు, ఊదరి కిశోర్, అస్లాంఖాన్ ఉన్నారు.

బీసీ విద్యార్థి యువ గర్జన జయప్రదం చేయాలి

మునుగోడు, అక్టోబర్ 8: ఈ నెల 18న చండూరులో జరిగే బీసీ విద్యార్థి యువ గర్జన జయప్రదం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్‌యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆ సంఘం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ముట్టిపల్లి లక్ష్మణ్, వేణుకుమార్, వేముల రాజుగౌడ్, నరేశ్, శ్రీశైలం, నవీన్, మల్లేశ్ పాల్గొన్నారు.

14న ఎంగిలిపువ్వు బతుకమ్మ

బొడ్రాయిబజార్, అక్టోబర్ 8 : బతుకమ్మ పండుగను ఈ నెల 14న శనివారం ఎంగిలిపువ్వు బతుకమ్మను జరుపుకోవాలని తెలంగాణ అర్చక ఉద్యోగ ఐక్య కార్యాచరణ సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు వలివేటి వీరభద్రశర్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14న ఎంగిలిపువ్వు బతుకమ్మ, 22న ఆదివారం సద్దుల బతుకమ్మ, 23న సోమవారం విజయదశమి దసరా పండుగను జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.

గడ్డిపల్లి కేవీకేలో కొనసాగుతున్న శిక్షణ

గరిడేపల్లి, అక్టోబర్ 8 : నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్(నారమ్)– హైదరాబాద్ ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతులకు చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తుల తయారీపై గడ్డిపల్లి కేవీకేలో జరుగుతున్న ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం రెండోరోజు ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా కేవీకే గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ఎన్.సుగంధి చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తులను ఎలా తయారీ చేయాలి, వాటిని ఎలా నిల్వ చేయాలి, మార్కెట్ చేసుకునే విధానాలను గురించి వివరించారు. తదుపరి చిరుధాన్యాలతో విలువాధారిత ఉత్పత్తులపై జరుగుతున్న శిక్షణ కార్యక్రమాన్ని నారమ్ ప్రిన్సిపాల్ సైంటిస్టు, ఎస్సీ ఉప ప్రణాళిక చైర్మన్ డాక్టర్ ఎం.బాలకృష్ణన్ పరిశీలించారు. కార్యక్రమంలో కేవీకే ఇన్‌చార్జి పీసీ లవకుమార్, గడ్డిపల్లి, పొనుగోడు, కల్మల్‌చెర్వు గ్రామాలకు చెందిన 25 మంది యువతులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం

• సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్

మర్రిగూడ,అక్టోబర్ 8 : మహిళల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్ అన్నారు. మండలంలోని ఖుదాభక్షపల్లి పరిధిలో గల సాయిబండాతండాలో మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో మహిళలకు సామాజిక భద్రత పెరిగిందన్నారు. .కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆంబోతు లక్ష్మణ్‌నాయక్,జాటోతు పూలమ్మ,హనుమంతు,బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మహిళలకు చీరెలను అందిస్తున్న సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్

క్రికెట్ కిట్ల అందజేత

చౌటుప్పల్ రూరల్, అక్టోబర్ 8 : మండలంలోని లక్కారం గ్రామంలో గిఫ్ట్ ఏ స్మైయిల్ లో భాగంగా కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి అందించిన క్రికెట్ కిట్లను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కానుగు బాలరాజు ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడారు. యువకులు క్రీడాల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన కార్యదర్శి కానుగు శివకుమార్, కడుపు ముత్యాలు, కానుగు వెంకటేశ్, శ్రీకాంత్, గణేశ్, సురేశ్, సాయికుమార్, శ్రీనాథ్, మహేశ్, చరణ్, నవీన్, సాయి,నజీర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ రూరల్ : లక్కారం గ్రామంలో యువకులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేస్తున్న కానుగు బాలరాజు

జాతీయ యోగా చాంపియన్స్‌కు సన్మానం

జాతీయ స్థాయి యోగా పోటీల్లో పతకాలు సాధించిన యోగా సాధకులకు సన్మానం

బొడ్రాయిబజార్, అక్టోబర్ 8 : సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో గోవాలో జరిగిన జాతీయ యోగా పోటీల్లో సూర్యాపేట ఉన్నీత యోగా శిక్షణ కేంద్రానికి చెందిన యోగా సాధకులు బంగారు, వెండి పతకాలు సాధించినట్లు యోగా గురూజీ చాడా పాపిరెడ్డి తెలిపారు. ఆదివారం సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రంలో సాధకులుగా ఉంటూ జాతీయ స్థాయి యోగా పోటీల్లో బంగారు పతకాలు సాధించిన చాడ పాపిరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, కట్ట మమత, వేల్పుల సుధాకర్, పోతురాజు శ్రీనివాస్, రమణ, వెండి పతకాలు సాధించిన భాస్కర్‌రావు, రంగారావు, రేణుక, జయలక్ష్మిను ఘనంగా సన్మానించి మాట్లాడారు. ప్రభుత్వం పాఠశాలలు, కళాశాలల్లో యోగాను ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ యోగా ప్రచార సమితి అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షులు దేవేందర్, యశ్పాల్, అనీల్, సంతు నిరంకార్ సంస్థ నిర్వాహకురాలు సరళ, తెలంగాణ యోగా ప్రచార సమితి జిల్లా కన్వీనర్ ముప్పారపు నాగేశ్వర్‌రావు, లింగయ్య, బానాల శ్రీనివాస్, అశోక్‌రెడ్డి, గోపాల్, సైదులు, హరిత, శ్రీదేవి, స్వాతి, మంజుల, మనోజ్‌కుమార్, కల్పన, కళ్యాణి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పాస్టర్ల దినోత్సవం

చివ్వెంల, అక్టోబర్ 8 : మున్సిపాలిటీ పరిధిలోని ఖాసింపేటలో గల బేతస్థ మినిస్ట్రీస్ ప్రార్థనా మందిరంలో ఆదివారం ప్రపంచ పాస్టర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేతస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకుడు బిషప్ డాక్టర్ దుర్గం ప్రభాకర్‌తో పాటు పాస్టర్లు హోసన్నా, సురేశ్‌ను శాలువాలు, పూలమాలలతో సత్కరించి నూతన వస్త్రాలు అందజేశారు. కార్యక్రమంలో వాస సాగర్, ఆదిమల్ల బాబు, మామిడి ఉపేందర్, తీతు, రాజు, యేసుపాదం, సుధాకర్, అబ్రహం పాల్గొన్నారు.

ఖాసింపేటలో పాస్టర్ దుర్గం ప్రభాకర్‌ను సన్మానిస్తున్న బెతస్థ మినిస్ట్రీస్ సభ్యులు